# శేరిలింగంపల్లిలో టిఆర్ఎస్ పార్టీకి బలపడుతున్న బలం

- చందానగర్‌లో 25 మంది వివిధ పార్టీల నుంచి చేరిక
- రానున్న రోజుల్లో మరిన్ని చేరికలుంటాయన్న వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్



**శేరిలింగంపల్లి, రాజముద్ర న్యూస్:** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో రానున్న రోజుల్లో టిఆర్ఎస్ పార్టీలోకి మరిన్ని చేరికలు ఉంటాయని నియోజకవర్గ సీనియర్ నాయకులు వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ అన్నారు.బుధవారం చందానగర్ డివిజన్‌లో నిర్వహించిన చేరికల కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమకారుడు షేక్ అస్లాం సమక్షంలో వివిధ పార్టీల నుంచి దాదాపు 25 మంది తెలంగాణ రక్షణ సేన పార్టీలో చేరారని తెలిపారు. చేరిన వారందరికీ వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ స్వయంగా కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో తెలంగాణ రక్షణ సేన పార్టీకి ప్రజలందరూ మద్దతుగా నిలవాలని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ సాధించిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై యువత, వివిధ వర్గాల ప్రజలు పార్టీలోకి వస్తున్నారని చెప్పారు. రాబోయే రోజుల్లో శేరిలింగంపల్లిలో పార్టీని మరింత బలోపేతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో లావణ్య బండారి, విష్ణు చారీ, సందీప్ పాల్గొన్నారు. పార్టీలో చేరిన వారిలో మహేష్, ప్రదీప్, రాజశేఖర్, రాజు, వజీర్, కుమార్, శ్రీనివాస్, రాజ్, సతీష్, రంగా, షేక్ వలి, హగంరాజు, బాల, తేజ, జిలాని, మురళి, రాకేష్, సలాం, మధు, వర్మ, సంతోష్ ఉన్నారు.

# శేరిలింగంపల్లి టీయూడబ్ల్యూజే హెచ్ -143 ప్రెసిడెంట్ ఉప్పరి రమేష్ సాగర్ జన్మదిన వేడుకలు



- మీడియా మిత్రుల ఆత్మీయ సన్మానం
- ఎల్లప్పుడూ మీడియా మిత్రులకు అందుబాటులో ఉంటానన్న రమేష్ సాగర్

**శేరిలింగంపల్లి, రాజముద్ర న్యూస్:** తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ హెచ్-143 శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ ఉప్పరి రమేష్ సాగర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులందరూ రమేష్ సాగర్‌ను శాలువాలతో, పూల బొకేలతో సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మీడియా మిత్రులు మాట్లాడుతూ, రమేష్ సాగర్ పై దేవుని కృపాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని, ఆయన ఆరోగ్యంగా, సుఖంగా ఉండి మీడియా రంగానికి మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. జన్మదిన శుభాకాంక్షలు అందుకున్న ప్రెసిడెంట్ రమేష్ సాగర్ మీడియా మిత్రులందరికీ, మన యూనియన్ గ్రూప్ నుంచి, నాకు పర్సనల్ గా వాట్సాప్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్ట్ మిత్రులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. శేరిలింగంపల్లిలో ఎల్లవేళలా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులందరికీ ఏ సమయంలో నైనా అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. మీడియా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని చెప్పారు. ఈ జన్మదిన వేడుకల్లో శేరిలింగంపల్లి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.

# 40 ఏళ్ల నిస్వార్థ సేవ: ఆర్ఐ అల్లం రవికుమార్‌కు అధికారులు, ప్రజాప్రతినిధుల ఘన వీడ్కోలు

**నిజాయితీకి మారుపేరుగా నిలిచిన రవికుమార్: తహసీల్దార్ రాంప్రసాద్**



**ఖమ్మం రాజముద్ర న్యూస్:** ఖమ్మం,నేలకొండపల్లి మండలంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందుతున్న అల్లం రవికుమార్‌కు తోటి ఉద్యోగులు, అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనంగా వీడ్కోలు పలికారు. మంగళవారం మండల కార్యాలయంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో పలువురు ఆయన సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, రవికుమార్ తన సేవా కాలంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ రెవెన్యూ పరిపాలనలో నిజాయితీ, క్రమశిక్షణతో పనిచేశారని తెలిపారు. భూ సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలు, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో ఆయన చేసిన కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఉద్యోగ జీవితంలో సహచరులతో స్నేహపూర్వకంగా మెలిగి, బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించారని అన్నారు. నేలకొండపల్లి మండల తహసీల్దార్ రాంప్రసాద్ మాట్లాడుతూ, "తను చేసిన సర్వీస్ చాలా గొప్పది. ఎటువంటి రిమార్కు లేకుండా ప్రజలకు సేవలు అందించిన గొప్ప వ్యక్తులు తను" అంటూ ప్రశంసలు కురిపించారు.ఈ సందర్భంగా అల్లం రవికుమార్ మాట్లాడుతూ, తనకు సహకరించిన ఉన్నతాధికారులు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగ విరమణ అనంతరం కూడా సామాజిక సేవలో కొనసాగుతానని చెప్పారు.ఈకార్యక్రమంలో నెలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శాఖమూరి రమేష్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నెల్లూరు భద్రయ్య, సిపిఎం నాయకులు ఏటుకూరి రామారావు, సిపిఐ మండల కార్యదర్శి మారిసెట్టి వెంకటేశ్వర్లు, పాలేరు ఎస్సీ సెల్ నాయకులు బచ్చలకూరి నాగరాజ్, రెవెన్యూ ఉద్యోగులు, వివిధ శాఖల అధికారులు, కుటుంబ సభ్యులు పాల్గొని రవికుమార్‌ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# బంగారం తూకంలో గోల్‌మాల్: ఒక్క గ్రాము మోసం లక్షల నష్టం!






**ఖమ్మం, పాలేరు, నేలకొండపల్లి, కుసుమంచి జ్యువెలరీ షాపుల్లో 'రాజముద్ర' పరిశోధన**

**ఖమ్మం రాజముద్ర న్యూస్:** ఖమ్మం: బంగారం కొనుగోలు చేసేటప్పుడు వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని, లేకపోతే ప్రతి గ్రాములోనూ మోసపోయే ప్రమాదం ఉందని లీగల్ మెట్రాలజీ అధికారులు హెచ్చరిస్తున్నారు. ఖమ్మం, పాలేరు, నేలకొండపల్లి, కుసుమంచి వంటి కేంద్రాల్లోని జ్యువెలరీ షాపుల్లో జరుగుతున్న లోగుట్టును రాజముద్ర పత్రిక బయటపెట్టింది.చాలా షాపుల్లో పాత డిజిటల్ త్రాసులను వాడుతున్నారు. వీటిని ప్రతి కొన్ని నెలలకోసారి 'రీ-క్యాలిబ్రేషన్' చేయించాలి. అది చేయకపోవడం వల్ల గ్రాము బరువులో స్వల్ప తేడా వస్తుంది. వడి రూపాయల వ్యత్యాసం అని వదిలేస్తే, అది రోజువారీ లావాదేవీల్లో వ్యాపారికి భారీ లాభాన్ని, వినియోగదారుడికి నష్టాన్ని మిగులుస్తుంది. 'హాల్‌మార్క్' గుర్తు లేని నగలను కొన్నప్పుడు తూకంలో తేడా ఉండే అవకాశం ఎక్కువ. కొంతమంది వ్యాపారులు పాత వస్తువులను కరిగించినప్పుడు వచ్చే నష్టాన్ని కవర్ చేయడానికి, కొత్త నగలను తూకం వేసేటప్పుడు వినియోగదారుడికి తెలియకుండానే 'ట్యారీ' సెట్టింగ్ మారుస్తుంటారు.ఆభరణాల్లో ఉండే రత్నాలు, రాళ్లను కూడా బంగారంతో కలిపి తూకం వేయడం సర్వసాధారణం. దీనివల్ల వినియోగదారుడు బంగారానికి పెట్టే ధరకే రాళ్లను కొంటున్నాడు. ఇది చట్టరీత్యా నేరం.డిజిటల్ మీటర్ గమనించండి: బంగారం తూకం వేసే ముందు, మీటర్ '0.000' దగ్గర ఉందో లేదో కచ్చితంగా చూడండి. వ్యాపారి నగను త్రాసుపై పెట్టడానికి ముందే మీరు దాన్ని గమనించడం మీ హక్కు. బిల్లు అడగండి: కేవలం ధర మాత్రమే కాకుండా, అందులో ఉన్న బంగారు బరువు, వేస్టేజ్, రత్నాల బరువును విడివిడిగా రాసి ఉన్న పక్కా బిల్లును అడగండి. ఫిర్యాదు చేయండి: ఎక్కడైనా తూకంలో అనుమానం వస్తే, నిశ్శబ్దంగా ఉండకండి. జిల్లాలోని లీగల్ మెట్రాలజీ అధికారులకు ఫిర్యాదు చేయండి. బిఐఎస్ హాల్‌మార్క్: ప్రతి బంగారు నగపై హాల్‌మార్క్ ఉండాల్సిందే. తూకం వేసేటప్పుడు కచ్చితమైన ఎలక్ట్రానిక్ డిజిటల్ యంత్రాలతో వాడాలి. స్టాంపింగ్: తూనికల శాఖ అధికారులు ప్రతి సంవత్సరం యంత్రాలను తనిఖీ చేసి, వాటిపై సీల్ వేయాలి. ఆ సీల్ లేని యంత్రాలను ఉపయోగించడం చట్టవిరుద్ధం."బంగారంవిలువ ఎక్కువ కాబట్టి, మిల్లీగ్రాముల తేడా కూడా వినియోగదారుడికి పెద్ద నష్టం కలిగిస్తుంది. ప్రతి వినియోగదారుడు తనిఖీ అధికారిలా వ్యవహరించాలి. అనుమానం వస్తే 'టెస్ట్ వెయిట్'తో త్రాసును పరీక్షించమని అడగవచ్చు" అని అధికారులు సూచిస్తున్నారు. "బంగారం కొనేటప్పుడు మెరుపుల కంటే, తూకం మీటర్ మీద మీ దృష్టి ఉండాలి. మీ కష్టార్జితం వృథా కాకుండా ఉండాలంటే మీరు అప్రమత్తంగా ఉండటమే ఏకైక మార్గం" అని రాజముద్ర పత్రిక రిపోర్టర్ ఎల్లుట్ల సైదులు పేర్కొన్నారు.

# కాంగ్రెస్‌లోకి చేరికల జోరు!

- ఆరేకోడు నుంచి అధికార పార్టీలోకి బీఆర్ఎస్, సీపీఎం ముఖ్య నేతలు
- కండువాలు కప్పి ఆహ్వానించిన మంత్రి పొంగులేటి క్యాంపు ఇన్‌చార్జి దయాకర్ రెడ్డి



**ఖమ్మం, రాజముద్ర న్యూస్:** ఖమ్మం : మండల పరిధిలో కాంగ్రెస్ పార్టీలోకి వలసల జోరు కొనసాగుతోంది. బుధవారం ఖమ్మం రూరల్ మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తోట వీరభద్రం ఆధ్వర్యంలో ఆరేకోడు గ్రామానికి చెందిన బీఆర్ఎస్, సీపీఎం పార్టీల ముఖ్య నాయకులు భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సీపీఎం ముఖ్య నేత పేరెల్లి మధు, బీఆర్ఎస్ ముఖ్య నేత ఎనిగండ్ల రాంబాబు తమ అనుచరులతో కలిసి అధికార పార్టీ బాట పట్టారు.తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయంలో ఈ చేరికల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ముఖ్య నాయకులకు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ప్రజా రంజక పాలన, నియోజకవర్గంలో జరుగుతున్న విస్తృత అభివృద్ధి పనులకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లోకి వలసలు పెరుగుతున్నాయని ఈ సందర్భంగా నేతలు పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిలివేరు బాబు, గునిగంటి రమేష్, ఉప్పుగండ్ల ప్రసాద్, గునిగంటి సురేష్, కుసుమ రాజ, అరేంపుల రామారావు, మహిళా నాయకురాళ్లు గన్నోజు గోవిందమ్మ, అరేంపుల సునీత తదితరులు పాల్గొన్నారు.

# రామారెడ్డి కొత్త ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన టీ. మురళి



**రామారెడ్డి రాజముద్ర న్యూస్:** రామారెడ్డి ఎస్సై రాజశేఖర్ సిద్దిపేట జిల్లా భూంపల్లి పోలీస్ స్టేషన్ కు బదిలీపై వెళ్లారు అతని స్థానంలో. కామారెడ్డి ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు నూతన ఎస్సైగా టి. మురళి రామారెడ్డి మండలంలో బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధ్యతయుతంగా విధులు నిర్వహిస్తు, మంచి పేరు తెచ్చుకోవడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మండలంలోని ప్రజా ప్రతినిధులు, అందరూ సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎస్సై శంకర్, పందరి గౌడ్, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# పోస్టల్ లో ఉన్నత ఉద్యోగం సాధించిన మేడి అంజయ్యకు ఘనంగా సన్మానం



**ఆత్మకూర్(ఎం) రాజముద్ర న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ (ఎం). మండలంలో గత 23 సంవత్సరాలుగా పోస్టల్ సేవలో ఆధార అభిమానాలు పొందిన పోస్టల్ బిపిఎం మేడి అంజయ్య ఢిల్లీలో ప్రమోషన్ రావడంతో ఆయనకు పోస్టల్ సిబ్బంది ఘనంగా మెమొంటో శాలువాతో ఘనంగా సన్మానించారు. పోస్టల్ సిబ్బంది మేరకు ఆత్మకూర్ (ఎం). పోస్ట్ మాస్టర్ ముద్దసాని వెంకటస్వామి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి కూరెళ్ళ గ్రామస్తులతో ఆయన చేసిన సేవలను ఆయన కొనియాడారు. అనంతరం పోస్టల్ సిబ్బంది ఏ సురేష్, యాకూబ్ ,పొనగాని జహంగీర్ గౌడ్, స్వాతి ,మనీ, గ్రామస్తులు గడ్డం అశోక్. మచ్చ రమేష్ గండు మచ్చ గిరి మేడి శ్రీనివాస్ తదితరులు సన్మానంలో పాల్గొని సత్కారం చేశారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న మహిళకు కంది శ్రీనివాస రెడ్డి ఆర్థిక సాయం



**రాజముద్ర న్యూస్, తాంసి:** మండలంలోని హస్నాపూర్ గ్రామానికి చెందిన చినబాయి అనే మహిళ గత కొన్ని రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతుంది. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి, ఆదిలాబాద్ మున్సిపల్ చైర్పర్సన్ బండారి అనూష సతీష్ బుధవారం ఆమె నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా బాధితురాలి కుటుంబ సభ్యులను ఓదార్చి, చినబాయి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆమె త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ కుటుంబానికి ధైర్యం చెప్పారు. అనంతరం కంది శ్రీనివాస రెడ్డి బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేసి, అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ గిమ్మ సంతోష్ రావు, మాజీ జెడ్పీటీసీ కొండా గంగాధర్, సింగిరెడ్డి రాంరెడ్డి, ఎల్మ రాంరెడ్డి, రతన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, అరవింద్, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

